HICON SERIES

CLASS 4 TELUGU

తెలుగు వెలుగు CLASS 4

LESSON 4






CLICK HERE TO ACTIVATE

LESSON
PART 2

# 4 నెలల రాక

- దాశరథి కృష్ణమాచార్యులు




చైత్రమాసమేగుదెంచె
చక్కని వేప ప్రసాదం

వైశాఖం వచ్చె నేడు
పసందైన మామిడులూ



జ్యేష్ఠమాస మేతెంచెను
చెప్పరాని ఎండలతో



ఆషాఢం ఆగమించె
ఆషామాషీ జల్లుల



శ్రావణమాసం వచ్చెను
చల్లని వానలు తెచ్చెను



భాద్రపదం అరుదెంచెను
పంటపొలాలను పిలిచెను



ఆశ్వయుజం అదిగదిగో
అమాంతంగా చలివచ్చెను



కార్తీకం కానుపించె
కమ్మని వెన్నెల రాత్రులు



మార్గశిరం కనుపించెను
మంచుతో అంచలతో



పుష్యమాస మేతెంచెను
పూజలతో పుణ్యాలతో



మాఘమాస మరుగుదేరె
మాడిన మోడుల తోడ



ఫాల్గుణ మదె వచ్చె వచ్చె
పచ్చని చిగురు ఆకులతో

H4TR



# అభ్యాసం

## I. అర్థాలు

| | | |
|---|---|---|
| మాసం | = | నెల |
| ప్రసాదం | = | దయతో ఇవ్వబడినది |
| ఏగుదెంచు | = | వచ్చు |
| పసందైన | = | చక్కని |
| ఏతెంచు | = | వచ్చు |
| ఆషామాషీ | = | చాలా తేలికైన |
| అరుదెంచు | = | వచ్చు |
| అమాంతంగా | = | అకస్మాత్తుగా |
| కానుపించు | = | కనిపించు |
| కమ్మని | = | మంచి |
| అరుగుదేరు | = | వచ్చు |

## II. పదజాలం

**(అ) వ్యతిరేక పదాలు రాయండి.**

1. వచ్చుట × ______
2. చల్లని × ______
3. పుణ్యం × ______
4. రాత్రి × ______

**(ఆ) బహువచనాలు రాయండి.**

1. వాన – ______
2. ఆకు – ______
3. పొలం – ______
4. రాత్రి – ______

**(ఇ) క్రింది ఖాళీలను పూరించండి.**

1. చల్లని వానలు తెచ్చినది ______ .
2. ఆశ్వయుజం అదిగదిగో ______ .
3. మాఘమాస మరుగుదేరె ______ తోడ.
4. పచ్చని చిగురాకులతో వచ్చినది ______ .
5. చెప్పరాని ఎండలతో ______ ఏతెంచెను.

**(ఈ) క్రింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. ప్రసాదం : ______
2. పసందైన : ______
3. అమాంతంగా : ______
4. ఏతెంచుట : ______

**(ఉ) జతపరచండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | జ్యేష్ఠం | (   ) | (క) | చలి |
| 2. | శ్రావణం | (   ) | (గ) | మంచు |
| 3. | ఆశ్వయుజం | (   ) | (చ) | ఎండలు |
| 4. | మార్గశిరం | (   ) | (జ) | చిగురాకులు |
| 5. | ఫాల్గుణం | (   ) | (ట) | వానలు |

**(ఊ) సరియైన సమాధానం గల అక్షరాన్ని బ్రాకెట్లలో రాయండి.**

1. కార్తీక మాసంలో కనిపించేవి (   )
   క) వానలు   గ) వెన్నెల రాత్రులు   చ) ఎండలు
2. మాఘమాసం వేటితో వస్తుంది ? (   )
   క) పంటలు   గ) ఆకులు   చ) మోడులు
3. జ్యేష్ఠమాసం ప్రత్యేకత (   )
   క) ఎండలు   గ) చలి   చ) మంచు
4. పూజలతో, పుణ్యాలతో వచ్చే మాసం (   )
   క) వైశాఖం   గ) పుష్యం   చ) భాద్రపదం
5. చలితో వణికించే మాసం (   )
   క) ఆషాఢం   గ) చైత్రం   చ) ఆశ్వయుజం

## III. ప్రశ్నావళి

**(అ) ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేక రెండు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. శ్రావణ మాసం ఏమి తీసుకుని వస్తుంది ?
2. వెన్నెల రాత్రులు కనిపించే మాసం ఏది ?
3. పచ్చని చిగురాకులతో వచ్చే మాసం ఏది ?
4. మామిడి కాయలు ఏ నెలలో కనిపిస్తాయి ?

**(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఐదు లేక ఆరు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. తెలుగు నెలల పేర్లను రాసి, వాటి విశిష్టతలను తెలియజేయండి.
2. నీకు ఏ మాసం అంటే ఇష్టం ? ఎందుకు?

## IV. వ్యాకరణం

**(అ) ఈ క్రింద ఇవ్వబడిన సర్వనామాలను ఉపయోగించి వాక్యాలలోని ఖాళీలను పూరించండి.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అతడు | ఆమె | ఆయన | వారు | అది | అవి | వీరు |

1. ____________ ఎంతో దయకలిగిన వాడు.
2. ____________ ఇంజనీరుగా పనిచేస్తున్నాడు.
3. ____________ ఉపాధ్యాయులు.
4. ____________ ఎక్కడి నుంచి వచ్చారో తెలియదు.
5. ____________ మామిడి కాయలు.
6. ____________ పనికి రాని కాగితం.
7. ____________ నర్సుగా పని చేస్తున్నది.

**(ఆ) 3 వ పాఠంలోని నామవాచకాలు, సర్వనామాలను రాయండి.**

**నామవాచకాలు:** ______________________________

______________________________

**సర్వనామాలు:** ______________________________

______________________________

## V. ప్రాజెక్టు పని



ఈ సంవత్సరం ఇంగ్లీషు క్యాలెండరు తీసుకుని తెలుగు నెలలు ఏ తేదీ నుండి ఏ తేదీ వరకు ఉన్నాయో గుర్తించి, పట్టికలో నమోదు చేయండి.